# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు

# యిర్మీయా,
# విలపించే ప్రవక్త




వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Jonathan Hay

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

దత్తత చేసుకున్న వారు: Mary-Anne S.



కథ 28 నుండ 60

**www.M1914.org**

***Bible for Children,*** *PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*



అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.


**తెలుగు** Telugu

యూదా రాజ్యములో నిష్ఠగల యూదా తల్లిదండ్రులకు యిర్మీయా జన్మించాడు. అతని తండ్రి యాజకుడైన హిల్కీయా. యెరూషలేముకు కొంచెము దూరములోని అనాతోతు గ్రామములో అతడు జీవించాడు. బహుశా అతని తల్లిదండ్రులు అతనిని యాజకునిగా చేయాలనుకొన్నారేమో! కాని యిర్మీయా గురించి దేవుడు ఒక ప్రత్యేకమైన ఆలోచనను కలిగియున్నాడు.



1



యిర్మీయా జన్మించేనాటికి యూదులు దేవునికి వ్యతిరేఖముగా జీవించడం మొదలుపెట్టారు. రాజు మొదలుకొని సామాన్య ప్రజల వరకు అందరూ అన్యదేవతలను పూజించారు. దేవుని మందిరములో సహితము వారు విగ్రహములను ఆరాధించారు.

2


యిర్మీయా
యౌవనస్థుడైయుండగా
దేవుడు
అతనితో–
"తల్లిగర్భములో
నీవు
రూపింపబడక
మునుపే
నేను నిన్నెరిగియున్నాను"
"నేను నీకాజ్ఞాపించినదంతయు
వారితో ప్రకటించుము" అని మాట్లాడాడు.
3


అందుకు యిర్మీయా భయపడి- "అయ్యో, దేవా, చిత్తగించుము నేను
బాలుడనే" అని సమాధానమిచ్చాడు. తాను ఇరవై సంవత్సరముల వయస్సు
వాడైనప్పటికిని దేవుని గురించి దుష్టత్వమును జరిగించుచున్నవారితో
ఆయనమాటలను చెప్పలేనని అతడు
అనుకొన్నాడు.
4


భయపడకుము అని దేవుడు యిర్మీయాకు
సెలవిచ్చాడు. "నేను పంపు
ప్రతి స్థలమునకు
నీవు వెళ్లవలెను,
నేను చెప్పు
ప్రతి మాటను
వారితో చెప్పవలెను,
నేను నీకు తోడుగా
ఉన్నాను, ...
5


... వారి చేతులలో నుండి నిన్ను
విడిపించుదును"
అని దేవుడు
యిర్మీయాకు
వాగ్దానము
చేశాడు.
దేవుడు యిర్మీయా
నోటిలో తన మాటలను
ఉంచాడు.
6


దేవుడు యిర్మీయాకు ధైర్యమును జ్ఞానమును యివ్వగా
అతడు గొప్ప ధైర్యముతో దేవుడు వారిని ప్రేమించి వారికి సహాయము
చేయాలనుకుంటున్నాడని ఆయన మాటలను ప్రజలకు జ్ఞాపకము చేశాడు.
ప్రజలుకాని రాజుకాని ఎవరుకూడ
యిర్మీయా మాటలను
పట్టించుకొనలేదు.
7


యాజకులు సహితము యిర్మీయాపై కోపగించి దేవుని గురించి
మాటలాడవద్దని హెచ్చరించారు. యిర్మీయా సత్యమును ప్రకటించుటలేదు
అని కొందరు అబద్ధప్రవక్తలు అతనిపై తప్పుడు ప్రచారము చేశారు.
8


వంద సంవత్సరముల క్రితము ఉత్తర రాజ్యము (ఇశ్రాయేలు రాజ్యము)
దేవునిని విడిచిపెట్టినందున వారి శత్రువులైన అష్షూరీయులు వచ్చి
ఇశ్రాయేలీయులను జయించి దూరదేశమునకు చెరగొనిపోయిన సంగతిని
యిర్మీయా ప్రజలకు జ్ఞాపకము చేశాడు.
9


ఇప్పుడు దక్షిణరాజ్యము
అనగా యూదా రాజ్యము
కూడ దేవుని విడిచిపెట్టింది.
శత్రుసైన్యాలు దేశముమీదికి
రాబోతున్నాయి. దేవుడు
యూదులను కూడ
చెరలోనికి
పంపుతాడా?
10


తమ శత్రువులనుండి తమను కాపాడలేని విగ్రహములయందు ప్రజలు
నమ్మికయుంచారు. కాని దేవుడు మాత్రమే వారిని శత్రువులనుండి
కాపాడగలడు. ప్రజలు యిర్మీయాపై కోపగించి చంపుటకు
ప్రయత్నించారు. కాని దేవుడు తన సేవకుని కాపాడాడు.
11


చివరకు దేవుడు చెప్పిన ఒక
విషయం యిర్మీయాను తీవ్ర
దిగ్భ్రాంతికి గురిచేసింది. దేవుడు
యిర్మీయాతో- "ఈ ప్రజల
గురించి ప్రార్థించకుము, వారి
గురించి నీవు మొఱ్ఱ పెట్టినను
నేను వినను" అని చెప్పాడు.
12


బబులోను సైన్యము చేతిలో
నీవు ఓడిపోతావని యిర్మీయా
రాజును హెచ్చరించాడు.
రాజు మిక్కిలి కోపగించి
యిర్మీయాను చెరసాలలో
వేయించాడు. చెరసాలలో
కూడ యిర్మీయా దేవుని
గురించి ప్రకటించడం
మానలేదు.
13


చెరసాలనుండి విడుదలైన
తరువాత యిర్మీయా మరలా
రాజు, ప్రజలు దేవునివైపు
తిరగాలని ఆయనయందు
నమ్మికయుంచాలని
హెచ్చరించాడు.
14

ఈసారి రాజు మరి ఎక్కువ కోపముతో యిర్మీయాను లోతైన చీకటి కారాగారములో బంధించాడు.




కాని దేవుడు రాజుతో మాట్లాడాడు. రాజు యిర్మీయాను రహస్యముగా పిలిచి దేవుడు ఏంచేయబోతునాడని అడిగాడు, అందుకు యిర్మీయా- "చెరలోనికి వెళ్లిన యెడల నీవు బ్రదుకుదువు" అని దేవుడు చెప్పిన సందేశమును రాజుకు
చెప్పాడు.




బబులోను సైన్యము యెరూషలేమును జయించి యూదాను ఆక్రమించింది. వారు గోడలనన్నిటిని పగులగొట్టి సమస్తమును అగ్నిచేత
కాల్చివేశారు.




యూదావారు డెబ్బది సంవత్సరములు చెరలో ఉంటారని దేవుడు చెప్పాడు. ఆ తరువాత దేవుడు వారిని చెరలోనుండి విడిపించి వాగ్దానదేశములోనికి తీసికొనివస్తాడు.




యిర్మీయా, విలపించే ప్రవక్త

ఈ కథను మనము బైబిలులో

యిర్మీయా

అధ్యాయములలో చూడగలము

"నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును"
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేససిమున్నాము అని,
ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగాప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్గున చెప్పుము: ప్రియమైన దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విదముగా నేను కొత్త జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యోహాను 3:16

ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!